నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం 9-1-2024 పేజీలు 9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## మహిళా సంక్షేమానికి సీఎం జగన్ పెద్ద పీట

ఎమ్మెల్సీ, వైసీపీ మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి



2 లో

## టీం జీవీఎల్ ఆధ్వర్యంలో 12నుంచి సంక్రాంతి సంబరాలు

**- ఏయూ గ్రౌండ్స్‌లో 150స్టాళ్లు**

**- ఉత్తరాంధ్ర సంప్రదాయం ఉట్టిపడేలా**



విశాఖపట్నం, జనవరి 8, మేజర్ న్యూస్ :ఉత్తరాంధ్ర కళలు, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ నెల 12నుంచి నాలుగు రోజుల పాటు ఏయూ గ్రౌండ్స్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్టు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు తెలిపారు. 150స్టాళ్లు ఏర్పాటు చేస్తామని, జానపద, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని, రాజకీయాలకతీతంగా ఏర్పాటు చేస్తున్న ఈ సంబరాల్లో నార్త్‌కు సంబంధించిన ఓ సీఎం కూడా హాజరు కానున్నారన్నారని జీవీఎల్ తెలిపారు. ఇస్కాన్ వండి వార్చే వివిధ రకాల మిగతా 2లో

# మాట ఇస్తే....చేసి తీరుతాం

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర-మహిళల ఆత్మగౌరవం నిలిపేందుకే పథకాలు : మంత్రి బొత్స-మెంటాడలో ఘనంగా పింఛన్ల పండుగ-సచివాలయం, పిహెచ్‌సిలను ప్రారంభించిన మంత్రులు**

**మెంటాడ /విజయనగరం బ్యూరో జనవరి 08,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మాట ఇస్తే, దానిని అమలుచేసి తీరతారని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే వారికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. మెంటాడ మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంవద్ద జరిగిన ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు కొత్త పింఛన్లను, పెరిగిన పింఛన్ మొత్తాన్ని అందజేశారు. మండల కేంద్రంలో సుమారు రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్నిమంత్రులు ప్రారంభించారు. ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతిపిత బాపూజీ, భారత రత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం చల్లపేట గ్రామంలో రూ.కోటి, 73లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ మిగతా 2లో



# అవ్వ తాతలకు 3000 రూపాయల పెన్షన్

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి.**

**- మనసున్న ముఖ్యమంత్రి కి మళ్లీ గెలిపించండి.**

**- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్.**



నరసన్నపేట జనవరి 8 (మేజర్ న్యూస్):అవ్వ తాతలకు ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మనసున్న ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించాలని మాజీ డిప్యూటీ సీఎం నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. సోమవారం నరసన్నపేట మండలం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో లివైయస్సార్ పెన్షన్ కానుక ,ఇకపై నుండి రూ. 3000 వేల రూపాయలకి పెంపు ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆదరించాలని.. మళ్లీ గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 99% నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు పెంచిన 3000 రూపాయలు పెన్షన్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని.. వారి కల్లబొల్లి మాటలు ప్రజలెవరు నమ్మవద్దని హితువు పలికారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయాన్న ఎవరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, చింతల వెంకటరమణ, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, కార్పొరేషన్ చైర్మన్ పంగ బావాజీ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షులు పాగోటి గోవిందరావు, పట్టణమిగతా 2లో

## మున్సిపల్ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

కార్మికులకు టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి భరత్ సంఘీభావం



విశాఖపట్నం, జనవరి 8, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనసుతో అంగీకరించాలని విశాఖ టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు సోమవారం ఆయన సంఘీభావం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగడంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపిందన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని సరస్వతీ పార్కు వద్ద మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి వారితో మాట్లాడి సమస్యల్ని తెలుసుకున్నారు. మున్సిపల్ కార్మికులు రోడ్డెక్కడంతో వీధులు, ప్రధాన

## సైకిల్ పై విధులకు హాజరైన జీవీఎంసీ గ్రేటర్ కమిషనర్



విశాఖపట్నం, జనవరి 8, మేజర్ న్యూస్ : కాలుష్య రహిత విశాఖ లక్ష్యంగా, పర్యావరణ పరిరక్షణ దిశగా జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ సోమవారం సైకిల్‌పై జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని విధుల అనంతరం నడక మార్గాన తమ క్యాంపు కార్యాలయమునకు చేరుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. కాలుష్య మిగతా 2లో

## స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం

**- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి.**

**జిల్లా కలెక్టర్ స్పందనకు 485 దరఖాస్తులు.**

అనకాపల్లి రూరల్, జనవరి 8, మేజర్ న్యూస్: స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మిగతా 2లో



## బెజవాడకు భారత ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ సోమవారం రాత్రి ఢల్లీ నుంచి బయల్దేరి గన్నవరం విమానాశ్ర యానికి చేరుకున్నారు. అనంతరం ఆయన ఇతర ఎలక్షన్ కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ విజయవాడ విచ్చేశారు. విమానాశ్రయంలో ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా, కృష్ణా జిల్లా కలెక్టర్

## జగన్ని ప్రజలు సాగనంపడం ఖాయం

**తెలుగుదేశం పిలుస్తుంది కదలిరా.. విజయవంతం కావాలి**

**పార్టీ మాజీ అధ్యక్షులు కళా వెంకట్రావు**



**పార్వతీపురం జనవరి 8 మేజర్ న్యూస్:-** ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి నీ తరిమికొట్టడం ఖాయమని మాజీ అధ్యక్షులు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు జ్యోతిషం చెప్పారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, చమర గీతం పాడేందుకు అన్ని వర్గాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు సోమవారం సాయంత్రం పార్వతిపురం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముందుగా ప్రచార రథాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రజాస్వామ్యం మనుగడ మూలకి చేరిందని రాజ్యాంగం పనిచేయడం లేదని వాటిపై దాడులు జరుగుతున్నాయని పది రూపాయలు సంక్షేమం పేరిట వంద రూపాయలు మిగతా 2లో

## అంగన్వాడిలు భవిష్యత్తు మానవ సమాజాన్ని కాపాడే దేవతామూర్తులు

**- బీసీ నేత కర్రి వేణు మాధవ్**

విశాఖపట్నం, జనవరి 8, మేజర్ న్యూస్ :విశాఖపట్నం బీసీ కార్యాలయం అంగన్వాడీలు న్యాయపరమైన డిమాండ్ల కొరకు చేస్తున్న సమ్మెకు జాతీయ బీసీ నాయకులు బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ కర్రి వేణుమాధవ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జనవరి 9, 10 తేదీల్లో రాష్ట్రంలో అన్ని బీసీ కుల సంఘాలు ఆ మహా దేవత మూర్తులు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించాల్సిందిగా బీసీ సంఘాలకు కర్రి వేణుమాధవ్ పిలుపునిచ్చారు. జనవరి 9వ తారీఖున విశాఖపట్నంలో తాను హాజరవుతున్నానని అలాగే రాష్ట్రంలో అన్ని బీసీ సంఘాలు అంగన్వాడి ధర్నా కార్యక్రమం వద్దకు వెళ్లాల్సిందిగా వారికి పిలుపు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలు గర్భిణీ సోదరీమణులను చైతన్యం చేసి ఆరోగ్య భద్రత చెప్పి భవిష్యత్తు మానవ సమాజాన్ని బిడ్డలను అందించే వరకు ఆ తల్లులకు అండగా నిలుస్తున్నారని వారు జీతం కంటే భవిష్యత్ తరాలను కాపాడాలి అనే మానవ సేవ చేస్తున్నారని ఏ ప్రభుత్వం అయినా వారిని వారు చేసే సేవా గుణాన్ని అభినందించి అండగా నిలవాల్సిన బాధ్యత ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తప్పనిసరిగా మానవత్వంతో చేయాలని వేణుమాధవ్ అన్నారు. ఈ సందర్భంగా జనవరి 9,10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న ధర్నా కార్యక్రమానికి అన్ని బీసీ కుల సంఘాలు హాజరవాల్సిందిగా పిలుపునిచ్చారు.

# మీ అందరికీ భవిష్యత్ గారంటీ

**-జనసేన వీర మహిళలతో విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్**



విశాఖపట్నం, జనవరి 8, మేజర్ న్యూస్ : సమిష్టిగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర జనసేన అధ్యక్షులు వంశీ కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం శివాజీపాలెం జనసేన క్యాంప్ కార్యాలయం లో జీవీఎంసీ పరిధిలో గల జనసేన వీర మహిళలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం ఇప్పటివరకు అహర్నిశలు శ్రమించిన వీర మహిళల అభిప్రాయాలను, సూచనలను స్వయంగా తెలుసుకున్నారు. త్వరలో పూర్తి స్థాయిలో మహిళల ముఖ్య పాత్రను, భూమికను పోషించే విధంగా కమిటీల్లో సముచిత స్థానం వుంటుందని హామీనిచ్చారు. పార్టీ మిగతా 2లో

# మాట ఇస్తే...చేసి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి)

సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ల్యాబరేటరీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మెంటాడలో ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసన సభ్యులు రాజన్నదొర మాట్లాడారు. అర్హత ఉన్నవారందరికీ పింఛన్ మంజూరు చేస్తున్నామని చెప్పారు. మండలంలో పింఛన్ల సంఖ్య 6509 నుంచి 7797కి పెరిగిందని చెప్పారు. గతంలో టిడిపి ప్రభుత్వ హాయంలో 65 ఏళ్లు దాటితేనే పింఛన్ వచ్చేదని, ముఖ్యమంత్రిగా జగన్ మోహనరెడ్డి బాధ్యతలు చేపట్టాక దానిని 60 ఏళ్లకు తగ్గించారని చెప్పారు. అలాగే వికలాంగత్వం 80 శాతం ఉండేదని, తమ ప్రభుత్వ హయాంలో వికలాంగత్వం 40 శాతం ఉంటే చాలు పింఛన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు. అలాగే గరిష్ట భూపరిమితిని, ఆదాయ పరిమితిని కూడా పెంచి, లక్షలాదిమందికి లబ్ది చేకూర్చామని అన్నారు. ప్రతీనెలా 1వ తేదీనే ఇంటివద్దకే ఠంఛన్‌గా పింఛన్ పంపిస్తున్న ఘనత జగన్ మోహనరెడ్డికే దక్కిందన్నారు. 2014లో ప్రజలకు ఎన్నో హామీలిచ్చి గద్దెనెక్కిన చంద్రబాబునాయుడు, డ్వాక్రా మహిళలకు, రైతులకు రుణమాఫీ చేయకుండా మోసగించారని విమర్శించారు. జగన్ ఏవైతే హామీలిచ్చారో, అన్నిటినీ అమలు చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని చెప్పారు. యువతకు నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, అన్ని వర్గాలకు మంచి చేస్తున్న జగన్ మోహనరెడ్డికి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ మట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పింఛన్‌ను రూ.3వేలకు పెంచి, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ పింఛన్ వస్తుందని హామీ ఇచ్చారు. మహిళలు తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి వైఎస్ఆర్ చేయూత లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. 45 ఏళ్లు దాటిన మహిళల సంక్షేమం కోసం ఈ పథకాన్ని అమలు చేస్తుంటే, కొందరు తప్పుబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఒక్క పథకమైనా రానివారు సభలో ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఇంత ధైర్యంగా ప్రజలను అడిగే ప్రభుత్వాన్ని ఇంతవరకు తాను చూడలేదని పేర్కొన్నారు. పింఛన్ల మంజూరులో గానీ, సంక్షేమ పథకాల అమల్లో గానీ ఎవరైనా ఒక్క రూపాయి అయినా లంచం తీసుకున్నారని నిరూపిస్తే తాను తల దించుకుంటానని చెప్పారు. నీతి నిజాయితీతో పాలన అందిస్తున్నామని, ఇది తమ ప్రభుత్వ గొప్పదనమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ జరుగుతుందని, నిరంతరం పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తరువాత, అంతగా ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి, మన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి మాత్రమేనని కొనియాడారు. దేశంలో మరి ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా, అర్హతే ప్రామాణికంగా అత్యధిక పింఛన్లు ఇస్తున్న ఘనత మన రాష్ట్రానికే దక్కిందని అన్నారు. పేద ప్రజలను సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటూ, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, బొబ్బిలి ఆర్‌డిఓ సాయి, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు, మెంటాడ ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జెడ్‌పిటిసి ఎల్.సన్యాసప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు తాడ్డి రామచంద్రరావు, తాశిల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ పి.త్రివిక్రమరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జగన్ని ప్రజలు సాగనివ్వడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

దండుకుంటున్నారని నాయకులపై కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేస్తే ప్రజలు భయపడతారని ఆలోచనతో జగన్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. బొబ్బిలి గర్జన విజయవంతం కావాలి:- తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమం విజయవంతం కావాలని అందుకు నియోజవర్గం ప్రజలంతా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారుగా బొబ్బిలి గర్జనగా నామకరణం చేయడం జరిగిందని అన్నారు. వేలాదిగా ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి జగన్ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేయాలని పిలుపునిచ్చారు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు సృష్టించాలంటే జగన్ కావాలి పరిష్కరించాలంటే చంద్రబాబు కావాలి అని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు తాండవిస్తున్నాయని భవిష్యత్తు కోసం భావితరాల అభివృద్ధి కోసం జగన్ ఇంటికి పంపించాలని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్ర సుస్థిర సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. బొబ్బిలి గర్జన సభకు 20వేలకు పైగా జనాభాను సమావేశానికి సమాయత్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతనికి అందరూ సహకరించాలని నాయకులు ముందుండి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, బార్నాల సీతారాం, గొట్టాపు వెంకట్ నాయుడు, కౌన్సిలర్ కోరాడ నారాయణరావు, బడే గౌరి నాయుడు, తాతపూడి వెంకటరమణ, కొల్లి తిరుపతిరావు, పోలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంక్షేమానికి సీఎం జగన్ పెద్ద పీట

**విశాఖపట్నం,జనవరి 8, మేజర్‌న్యూస్:** మహిళా సాధికారతకు, సంక్షేమానికి సీఎం జగన్ పెద్ద పీట వేశారని ఎమ్మెల్సీ, రాష్ట్ర వైసీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి కొని యాడు. సోమవారం ఆమె ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా విభాగ సభ్యులతో కలిసి విశాఖలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. పార్టీ పదవులతో పాటు వివిధ పథకాలు, పార్టీ విధానాలతోనూ జగన్ ఎంతో ప్రాధాన్యని చ్చార న్నారు. నామినేటెడ్ పదవులు, పోస్టుల్లో 50శా తం రిజర్వేషన్లు ఇవ్వడానికి కూడా సంకల్పిం చారని గుర్తు చేశారు. దీని కోసం అసెంబ్లీలో ఏకంగా చట్టమే తీసుకొచ్చారని, రాజ్యాంగ మిచ్చిన పదవుల కంటే జగనన్న మహిళల కోసమే ఎక్కువ పదవులు ఇచ్చారన్నారు.

హామీలు నిలబెట్టుకున్న సీఎం

హామీలన్నీ నెరవేర్చిన సీఎంగా జగన్ ఘనత సాధించారని కల్యాణి స్పష్టం చేశారు.

ఎన్నికలకు ఇంకా కొద్ది సమయమే ఉందని, రానున్న రోజుల్లో మహిళా విభాగం మరింత బలోపేతం కావాలని, సీఎం జగన్ మహిళలకు చేసిన మంచిని అందరికీ వివరించాలని కోరారు. త్వరలోనే మండల స్థాయి కమిటీల్ని ఏర్పాటు చేసుకుందామని, మరో 30ఏళ్ల పాటు ఆయనే సీఎం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, రాష్ట్ర మహిళా విభాగ ఉపాధ్యక్షులు మంతెన మాధవీ వర్మ, అధికార ప్రతినిధి కోలగట్ల శ్రావణి, జనరల్ సెక్రెటరీ శ్రీదేవి వర్మ, జిల్లా మహిళా అధ్యక్షురాళ్లు అడ్డాల కృపా జ్యోతి, చింతాడ మంజు, ఈ. అనురాధ, స్టేట్ మహిళా కమిటీ సెక్రెటరీ రాజేశ్వరి, సత్యలత, ఆర్.నారాయణమ్మ, కె. విజయ వినీత, ఎం.ఎన్.మల్లేశ్వరి, ఎం.జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

## టీం జీవీఎల్ ఆధ్వర్యంలో

# 12నుంచి సంక్రాంతి సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాదాల్ని సుమారు 1.5లక్షల మందికి అందజేస్తామని, 22న రామమందిరం ప్రారంభం సందర్భంగా అందరికీ శ్రీరాముడి అక్షింతలు ఇస్తామన్నారు. ఏయూ ఉత్సవ ప్రాంగణంలో ఆయన సతీమణి మైథిలి, బీజేపీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్రతో కలిసి సోమవారం ఎంపీ జీవీఎల్ మీడియాతో మాట్లాడారు.

1000మంది వలంటీర్లు

సంక్రాంతి వైభవాన్ని అందరికీ తెలియపర్చేలా ఏపీలోనే అత్యంత వైభవంగా సంబరాలు నిర్వహించనున్నట్టు జీవీఎల్ తెలిపారు. 1000మంది వలంటీర్లు కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తారని, నాలుగు రోజుల పాటు జాతీయ, రాష్ట్రీయ నేతలు, కళాకారులు, ప్రముఖులు హాజరు కానున్నట్టు తెలిపారు. తప్పెటగుళ్లు, థింసా, డప్పు వాయిద్యం, గంగిరెద్దు, చిలక జోస్యం, చెక్కభజన, కర్రసాము, కత్తిసాము, పులివేషాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశామన్నారు. అచ్చమైన, సాంప్రదాయ 40రకాల పిండివంటల్ని అందరికీ పంచిపెడతామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల వాసులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ జీవీఎల్ కోరారు

# మీ అందరికీ భవిష్యత్ గారంటీ

(మొదటి పేజీ తరువాయి)

మరింత బలపడేందుకు, వీర మహిళలు చేయవల్సిన విది విధానాలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మహిళలను ప్రోత్సహిస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాలను, పార్టీ విది విధానాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ , నార్త్ ఇంఛార్జి ఉషాకిరణ్, వెస్ట్ ఇంఛార్జి ఆంగా ప్రశాంతి, ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మీ , ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ కిరణ్ ప్రసాద్ నాగ లక్ష్మీ, త్రివేణి , అధిక సంఖ్యలో వీర మహిళలు పాల్గొన్నారు.

# అవ్వ తాతలకు 3000 రూపాయల పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్, యువజన అధ్యక్షులు దండి జయప్రకాష్, రైతు విభాగం అధ్యక్షులు పతీవాడ గిరీశ్వరరావు, రమణ సాహు, షేక్ బాబ్జీ, మహిళా అధ్యక్షురాలు సవర శైలజ, నాయకులు వాన గోవిందరావు , బార్ల వేణుగోపాల్, వైశ్యరాజు కేశవరాజు, జెసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, పోలాకి నర్సింహామూర్తి, సాంబమూర్తి, పంగ శ్రీరాములు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సైకిల్ పై విధులకు హాజరైన

# జీవీఎంసీ గ్రేటర్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి)

నియంత్రణకు కనీసం వారంలో ఒక రోజు నగర ప్రజలు తమ సొంత వాహనాలను విడిచి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో నగర ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సైకిల్, నడక మార్గాన్ని కూడా అవలంబించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగు పరచుకోవచ్చని కమీషనర్ తెలిపారు. అలాగే విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల యాజమాన్యం తమ సిబ్బంది వారంలో ఒక రోజు ప్రజా రవాణాను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కమీషనర్ సూచించారు.

# మున్సిపల్ కార్మికుల డిమాండ్లను నెవరేర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

రహదారులు చెత్తమయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో వారికి సరైన ఆరోగ్య బీమా, భద్రతా ప్రమాణాలు పాటించలేకపోవడంతో కార్మికుల కుటుంబాలు మనో వేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల డిమాండ్ల సాధనలో టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భరత్ వెంట టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండీ బాబ్జీ తదితరులున్నారు.

## స్పందన అర్జీల

# పరిష్కారం వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ తిరస్కరించిన వాటికి స్పష్టమైన కారణం తెలియజేయాలన్నారు. స్పందన కార్యక్రమానికి 485 దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, ప్రత్యేక ఉప కలెక్టర్లు కే. రామమణి, ఏ.మహేష్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

## బెజవాడకు భారత ఎన్నికల సంఘం

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

పి. రాజాబాబు, ఎస్పీ జాషువా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు సాదరంగా స్వాగతం పలికారు. వారంతా ఇక్కడి నోవాటెల్ హోటల్‌లో ఈ నెల 9, 10వ తేదీల్లో రెండ్రోజుల పాటు పార్లమెంట్, అసెంబ్లీ-2024 ఎన్నికల సన్నద్ధతపై నిర్వహించే సదస్సుకు హాజరు కాన్నారు. ఇదిలా ఉంటే నోవాటెల్ హోటల్ వద్దకు విచ్చేసిన వారికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢల్లీ రావు, సబ్ కలెక్టర్ అదితీ సింగ్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరావు స్వాగతం పలికారు.

# గర్భాం హైస్కూల్ లో ఆటలు పోటీలు..!



**మరకముడిదాం, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో గల గర్భాం పరిషత్ జిల్లా ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. యస్. రామానుజాచార్యులు రాంబాబు మాస్టారు విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే విధంగా పాఠశాల ఆవరణలో ముగ్గులు పోటీలు, నిర్వహించారు. ముగ్గులు ప్రదర్శన ద్వారా సక్రాంతి శోభ ఉట్టి పడే విధంగా రకరకాలు ముగ్గుల వేసి అధ్యాపకుల నుంచి మన్ననలును పొంది బహుమతులను పొందారు. ఆనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహచర అధ్యాపకుల సహకారం తో సమకూర్చిన గాలి పటాలను విద్యార్థులు ఎగురవేసి, ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండుగ కు ముందుగానే బోగీ మంటలు వేసి బోగీ మంటలు ఆవశ్యకతను విద్యార్థులకు అధ్యాపకులు వివరించారు. ప్రధాన అధ్యాపకులు, రాంబాబు మాస్టారు, తోటి సహచర అధ్యాపకులతో కలిసి పోటీలలో ప్రతిభను కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందించారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర

# కార్యదర్శిగా వైరిచర్ల వీరేష్



**కురుపాం, జనవరి 8, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ యువనేత వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తన నియామకం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన.. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెం నాయుడు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పదవి తనలో మరింత బాధ్యత పెంచిందన్నారు. జిల్లా పెద్దలు, సీనియర్లు, నాయకుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉండటంతో పాటు వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తానని ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వివరించారు.

# అంగన్వాడీలు పై బెదిరింపులు మానుకోవాలి

**రణస్థలం, జనవరి 8, మేజర్‌న్యూస్:** అంగన్వాడీలు సుమారు నెలరోజులుగా వారి న్యాయపరమైన డిమాండ్లపై పోరాడుతున్న విషయంపై ప్రభుత్వము వారిని బెదిరిస్తూ కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. వారిపై ఎస్మా జీవో 2 ను ఉపయోగించి పెట్టే ద్వారంలో ప్రభుత్వం ఉందని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం వెలమల రమణ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నుంచి రణస్థలం మాజీ ఎంపీపీ దయ్యం ఆనందరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చివరికి అంగన్వాడీలు వారి న్యాయమైన డిమాండ్లు కొరకు వారు అడిగితే వారిని అస్మా జీవో నెంబర్ 2తో తప్పనిసరిగా మీరు సేవలు నిర్వహించాలి లేకపోతే మిమ్మల్ని విదిలించి తప్పిస్తామని బెదిరించడం సరైన పద్ధతి కాదని ఈ ప్రభుత్వానికి నూకల చెల్లయని త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారని వారన్నారు. రాష్ట్ర సర్పంచ్ల సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ మరియు రణస్థలం సర్పంచ్ ఎన్నింటి వెంకట బానోజీ నాయుడు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నియంత పాలన సాగుతుందని ఎవరైనా వారిపై వ్యతిరేకిస్తే వారిని నానా విధాలుగా ఇబ్బందులు పెట్టే పనిలో ఈ ప్రభుత్వం ఉందని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును లేనిపోని కేసులు బనాయించి జైల్లో పెట్టారని, ఇప్పుడు అంగన్వాడీలు న్యాయమైన కోర్కెలను కోరితే వారిని భయపెట్టే జీవోలను ఇస్తున్నారని ఎలాంటి జీవోను తెచ్చిన ఎవరూ భయపడే పరిస్థితిలో ఉండవద్దని ఆయన అన్నారు. ఎచ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



కొత్తకోట్ల సింహాద్రి నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ఉన్నంతవరకు ప్రజలు న్యాయమైన డిమాండ్లు నెరవేరవని ఇప్పటికైనా ప్రజలు తెలుసుకొని ప్రజలకు ఏది అనుకూలమో గ్రహించాలని న్యాయబద్ధమైన అంగన్వాడీలు డిమాండ్ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు కొచ్చర్ల సర్పంచ్ బస్వ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు వాళ్ళ చేతిలో పవర్ ఉంది రేపు మీ చేతిలో ఉంటుంది ఆయుధాన్ని మీరు ఉపయోగించి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినటువంటి వారిని ఇంటికి పంపిస్తే వారికి బుద్ధి వస్తుందన అన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బలరాం, ఏపీ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షులు పల్ల నీలయ్య, సిపిఎం నాయకులు వెలమల రమణ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ లోనరాలు తెగే ఉత్కంఠకు తెరపడేదెప్పుడు?

**- హుటాహుటిన రావాలని లోతుగెడ్డ కు మంత్రి బొత్స నుండి పిలుపు**

**- ముఖ్య అనుచరులుతో విజయవాడ బయలు దేరిన వర ప్రసాదరావు**

**కొత్తూరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం లో వైసీపీ అభ్యర్థి ఎంపిక విషయం లో అధిష్టానం జాప్యం చేస్తుండడం వైసీపీ వర్గాల్లో నరాలు తెగే ఉత్కంఠకు తెరపడేసమయం కోసం ఇరువర్గాల వారు ఎదురు చూస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా లో పాతపట్నం, ఎచ్చెర్ల నియోజక వర్గాల్లో అభ్యర్థులు మార్పు తథ్యం అన్న సమాచారం పత్రికలు, సోషల్ మీడియా లో విస్తృతం గా ప్రచారం పార్టీ వర్గాల్లో కలవరం మొదలైంది.మొదటి, రెండవ జాబితాల్లో పాతపట్నం నియోజకవర్గం లేకపోవడం తో రెడ్డి శాంతి స్థానం పదిలం అనుకొన్న సమయం లో సుమారు ఇరవై స్థానల్లో అభ్యర్థుల మార్పు కోసం అధిష్టానం కసరత్తు చేసి ఒకటి రెండు రోజుల్లో తుది జాబితా అధిష్టానం వెల్లడించనున్నదని వార్తలు రావడంతో మళ్ళీ వైసీపీ వర్గాల్లో కలవరం మొదలైంది పదకొండు, పన్నెండు మందితో మూడవ జాబితా కు కసరత్తు జరుగుతోందని ప్రసార మాధ్యామాలలో రావడం తో, అందులో పాతపట్నం ఉంటుందా లేదా అన్న చర్చవైసీపీ వర్గాల్లో జరుగుతోంది. ఇది ఇలా ఉండగా పాతపట్నం వైసీపీ టిక్కెట్ ఆశావహులు నియోజక వర్గ నేత లోతుగెడ్డకు విజయవాడ రావాలని మంత్రి బొత్స సత్తిబాబు నుంచి వార్తమానం రావడం తో సోమవారం ఉదయం హుటాహుటిన బయలు దేరి వెళ్లినట్లు సమాచారం. లోతుగెడ్డ విజయవాడ అర్జంటూ బయలు దేరి వెళ్లడం తో ఆయనకే పాతపట్నం నియోజకవర్గం ఇంచార్జిగా నియమిస్తారని ఊహగానాలు ఉపందు కొన్నాయి. పాతపట్నం అభ్యర్థి



మార్పు తధ్యమన్న తరుణం లో లోతుగడ్డ విజయవాడ ప్రయాణం వైసిపి లో చర్చకు దారితీసింది.ఐతే ఆయనకు ఇంచార్జి గా నియమిస్తారా,లేక ఎమ్మెల్యేతో సయోధ్య చేస్తారా అన్న చర్చ సాగుతోంది. నియోజకవర్గం లో గల అన్ని మండలాల్లో అసమ్మతి నేతలందరికి సమన్వయం చేసి ఒక త్రాటికి తీసుకొని వస్తే ఇంచార్జి విషయం లో పరిశీలిస్తామని అధిష్టానం చెప్పినట్లు మరోవాదన వినిపిస్తోంది. అధిష్టానం సూచన మేరకు ఇటీవల ఎమ్మెల్యే తండ్రి రాజ్యసభ మాజీ సభ్యులు పాలవలస రాజశేఖరం నియోజకవర్గకేంద్రంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశనికి ఎమ్మెల్యే అనుచరులు తప్ప అసమ్మతి నాయకులు దుమ్మా కొట్టారు.

# ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు రాష్ట్రానికి అవసరం

**- నాయకులంతా కష్టపడి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలి**

**- విలేకరుల సమావేశంలో తమ్మి నాయుడు వెల్లడి**

**పూసపాటిరేగ, జనవరి 8, మేజర్‌న్యూస్:** తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తనకు తెదేపా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించడం తనపై మరింత బరువు పెంచినట్లు అయిందని మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు తనయుడు తమ్మి నాయుడు అన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శిగా తమ్మి నాయుడును ఎంపిక చేయడంతో పార్టీ నాయకుల సమక్షంలో చల్లవాని తోట లోని తన స్వగృహంలో పతివాడ తమ్మి నాయుడు విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మి నాయుడు మాట్లాడుతూ తన తండ్రి 7 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారని కానీ ఎక్కడ రాజకీయ మచ్చ లేదని తన తండ్రి అయినటువంటి పతివాడ నారాయణస్వామి నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోవడంతో అటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి చంద్రబాబును గెలిపించుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు తమ్మి నాయుడు రామతీర్థం లో ప్రత్యేక పూజలను



నిర్వహించారు. తెదేపా తెదేపా కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించడంతో నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు గజమాలతో సత్కరించారు, పలువురు నాయకులు కూడా తమ్మి నాయుడుకు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, భోగాపురం, పూసపాటిరేగ మండల తెదేపా అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి గౌరీ శంకర్రావు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, నాయకులు గేదెల రాజారావు, పతివాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు




**పాలకొండ, జనవరి 8, మేజర్‌న్యూస్:** స్థానిక తమ్మినాయుడు విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. ఈ కార్యక్రమంలో తమ్మినా యుడు విద్యాసంస్థల ప్రెసిడెంట్ శ్రీమతి. నారాయణమ్మ గారు, స్కూల్ ప్రిన్సిపాల్. కుమార్ గారు, కాలేజ్ ప్రిన్సిపాల్. తిరు పతి రావు గారు మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రికి గ్రీజర్లు వితరణ



**పాలకొండ, జనవరి 8, మేజర్‌న్యూస్:** నగర పంచాయతి పరిధిలోని పాలకొండ ఏరియా ఆసుపత్రికి కీర్తిశేషులు పాలవలస సంఘంనాయుడు జ్ఞాపకార్థం వారి మునిమనవడు పాలవలస మణికంఠ బాబు రోగుల సౌకర్యార్థం రెండు వేడి నీటి యంత్రాలను (గీజర్లు) ఆసుపత్రి సూపరిండెంట్ గొర్లె నాగభూషణరావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోఫీయా, జల్లు జగదీష్ వున్నారు.

# యాదవుల పెంపెకంలోనే నేను ఇంతటి వాడిని అయ్యాను



## - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్

**అనకాపల్లి రూరల్, జనవరి 8, మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామంలో యాదవ, బీసీ నాయకుల ఆహ్వానం మేరకు పుర్రె శ్రీను ఇంటికి బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి సోమవారం హాజరై బీసీ నాయకులతో సమావేశమయ్యారు. స్థానిక టిడిపి సీనియర్ నాయకులు పుర్రె శ్రీను మాట్లాడుతూ అన్ని బీసీ వర్గాలు, ముఖ్యంగా యాదవులు సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని, బీసీ వర్గాలన్నీ ఏకతాటపైకి వచ్చి ఏకపక్షంగా మీకు అండగా ఉండి మీ విజయానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ యాదవ సోదరులు ఎక్కడ ఉన్నా సరే టిడిపి పార్టీ కి మద్దతుదారులుగా ఉంటారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఒక సభలో చెప్పారని, ఆ విషయాన్ని ఇప్పుడు మరలా గుర్తు చేసుకుంటున్నానని అన్నారు. యాదవ సోదరులందరూ మంచివారని, సహృదయం, స్నేహభావం కలవారిని అన్నారు. నా చిన్నతనంలో మా ఇంటి చుట్టుపక్కల యాదవ సోదరులు ఎక్కువగా ఉండటం వల్ల వారి గురించి నాకు బాగా తెలుసు అని, నన్ను కూడా ఒక యాదవ మాతృమూర్తి తన కొడుకులానే నన్ను కూడా చూసుకునేదని, ఇప్పటికీ కూడా నేను ఆ మాతృమూర్తిని నా తల్లితో సమానంగా చూస్తానని గుర్తు తెచ్చుకున్నారు. యాదవ సోదరులు మంచి మనసున్న వారని, వాళ్ళ కష్టాలు తనకు తెలుసని, వాళ్ళ అభివృద్ధికి కచ్చితంగా కృషి చేస్తానని మాట ఇచ్చారు. అనకాపల్లి జిల్లాలో యాదవులు ఉన్నత స్థానంలో రావాలని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నతమైన స్థానంలో కూర్చో పెట్టే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బీసీల అభివృద్ధి సంక్షేమానికి ఎప్పుడు కట్టుబడి ఉందని, తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే బీసీలు అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. మీరు చూపించిన ప్రేమ, ఆతిథ్యం, గౌరవం మర్చిపోలేనని, నేను కూడా మీలో ఒకరినని చెప్పారు. వీలైనంత సమయం ఇక్కడకు వచ్చి మీతో గడుపుతానని, అది నా మనసుకు ఇష్టమైనది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మనాయుడు, షేక్ బషీర్, కొయ్య మహాలక్ష్మి నాయుడు, వెంకటరమణ, సత్తిబాబు, శాంతి, పుర్రె సోదరులు, అనేకమంది యాదవ నాయకులు, గ్రామ పెద్దలు, బీసీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని దిలీప్ కి విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు



### అధికారుల నివాస గృహాల నిర్మాణం

## త్వరితగతిన పూర్తి చేయండి

### ఐటిడిఏ పిఓ వి. అభిషేక్



**పాడేరు, జనవరి 7,మేజర్ న్యూస్ :**అధికారుల నివాస గృహ నిర్మాణాలను త్వరి తగతిన పూర్తి చేయాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. స్థానిక రహదారులు భవనాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం ముందు నిర్మిస్తున్న అధికారుల నివాస గృహాల నిర్మాణపు పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాస సముదాయానికి అవసరమైన రహదారి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణపు పనులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నివాస భవనాల పనులను పరిశీలించి నాణ్యతలు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. గృహ సముదాయం ప్రాంగణంలో వర్షపు నీరు నిలువ లేకుండా తగిన విధంగా డ్రైనేజీలు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి. వి. ఆర్. ఎం.రాజు, డి. ఇ అనుదీప్, ఎ. ఇ. దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తతో నిండి పోతున్న తగరపువలస



**తగరపువలస జనవరి 8 మేజర్ న్యూస్:** జీవిఎంసీ వర్కర్లు చేస్తున్న సమ్మె కారణంగా జీవిఎంసీ అంతటా చెత్త వీధిలోనూ, మెయిన్ రోడ్డు ల దగ్గర ,జన సమూహం ఉండే టౌన్ అంతటా చెత్త మాయం గా తయారీయ్యినది. దీనికి కారణం ప్రభుత్వం వ్యాపాళ్యం అని ప్రతిపక్షం మరియు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుద్ధ కార్మికుల డిమాండ్స్ ను ప్రభుత్వం త్వరగా పరిష్కరించి కార్మికులు విదుదల కు హాజరుయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు చెప్పుతున్నారు. చెత్తలు ఎక్కువ గా పెరికి పోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్తను వచ్చిన దురవాసన వలన ఈగలు, దోమలు ఎక్కువ అయ్యి ప్రజలకు ఆరోగ్య సమస్య తీవ్రత పెరగక ముందే ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సరించాలి. ఇప్పటికే కరోనా వ్యాధి పెరుగుతున్న పరిస్థితి లో పట్నం లో ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవడం చాలా ఇబ్బంది కి గురి చేస్తుంది. ఈ సమస్య ను త్వరగా పరిస్కారం జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కమ్యూనిటీ పోలీసింగ్ భాగములో వన భోజనం



**పాడేరు,జనవరి 8, మేజర్న్యూస్:**కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల పోలీసులు మండలంలో సుమారుగా 250 మంది గిరిజన విద్యార్థుల తో క్రిస్మస్ మరియు సంక్రాంతి సందర్భంగావారితో పాడేరుఏఎస్ పి దిరాజ్ స్వయానా వడ్డించి విద్యార్థుల తో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.వారికి బట్టలు ఇవ్వడంజరిగింది,మరియు 200 టెన్త్ క్లాస్ విద్యార్థులకు రైటింగ్ మెటీరియల్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల లకు భోజనకార్యక్రమం పూర్తి కాగానే వారి వారి స్కూల్లకు రవాణా సౌకర్యం కల్పించి వారి ఊర్లో దించడం జరిగినది. ఈ సందర్భంగా ఏఎస్పి దిరాజ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం జి. మాడుగుల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాల నుండి చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా పిల్లలందరికీ ఈ కార్యక్రమం చేసి వారిలో మార్పు తీసుకొస్తే గ్రామంలోని, రాష్ట్రంలోని, దేశంలోని మార్పు వస్తాదని భావిస్తూఈకార్యక్రమాన్నిశ్రీకారం చుట్టమనిఅన్నారు.ప్రతి ఎట్టా చేయడంతో మారుమూల గ్రామంలో చైతన్యం మీదలైందని సంతోషంవ్యక్తంచేశారు. విద్యార్థిని,విద్యార్థులకు ఎటువంటి కష్టం ఉన్న, సమస్య ఉన్నా సరే మీ కుటుంబంలో సభ్యుడుగాఒకఅన్నగా(పోలిసింగ్ పోలీస్ లుగా ) మీ వెంట ఎప్పుడూ ఉంటామని జిమాడుగుల పోలీస్స్టేషన్ వారందరీతిలో కలిసికట్టుగా మరొకసారి ప్రమాణం చేయి%ా%చారు.ఈ కార్యక్రమనికి పాడేరు ఏ ఎస్ పి దిరాజ్సిఆర్పి ఆఫ్ 198 బిఎన్ ,ఏఓపి ఓ సిఉదయ్,టి బెహరా ,జి మాడుగుల సీఐ రమేష్, ఎస్ఐ శ్రీను మరియు జిమడుగుల పోలీస్ సిబ్బంది, ఏ పి ఎస్ పి సిబ్బంది, ఉపాధ్యాయులు, జి.మాడుగు లా ఏకలవ్య స్కూల్, బంధ వీధి స్కూల్, మినీ గురుకులం స్కూల్, కోరపల్లి స్కూల్, కేజీబీవీ స్కూల్, గవర్నమెంట్ స్కూల్స్ చదువుతున్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోడమెట్ట పాలెం ఎమ్. పి. పి. స్కూల్ విద్యార్థులకు 50 స్టీల్ కాంచాలు పంపిణీ



**భీమునిపట్నం రూరల్, జనవరి 8, మేజర్ న్యూస్ :**కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో బోడమెట్ట పాలెం ఎమ్.పి పి.స్కూల్ విద్యార్థులకు భోజనాలు చేసేందుకు గాను 50స్టీల్ కంచాలు , ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ గారి చేతుల మీదుగా పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ పైడి రాజు,గ్రామ సర్పంచ్ , గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అందంగా ముస్తాబైన సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ

### అదునీకరణ అనంతరం ప్రారంభోత్సవం చేసిన పి ఓ అభిషేక్





**పాడేరు, జనవరి 7,మేజర్ న్యూస్ :**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను అందంగా ముస్తాబు చేసారు. ఆదునీకరణ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దారు. ఐటిడిఏ కార్యాలయం, ప్రాంగణం ఆదునీకరణ పనులు అనంతరం ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదివారం ప్రారంభించారు. ప్రాజెక్టు అధికారి చాంబరు, ఐటిడి ఏ సమావేశ మందిరం, కారు పార్కింగ్, ప్రాంగణంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయడంతో ఐటిడి ఏ కార్యాలయం అందంగా కార్పోరేట్ కార్యాలయాలను మించి ఆకర్షనీయంగా మెరిసి పోతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడి ఏ అధికారులకు, సందర్శకులకు కారు పార్కింగ్ ఏర్పాటు చేసామని చెప్పారు.కార్యాలయం బయట బైక్ పార్కింగ్ ఏర్పాటు చేసామని అన్నారు. ప్రాంగణంలో అందమైన మొక్కలు వేసి అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఐటిడిఏ ప్రాంగణం చీకటిగా ఉంటుందని గుర్తించి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసామన్నారు. జెండా వందనం కార్యక్రమం నిర్వహించడానికి ప్రత్యేకంగా ఒక దిమ్మను నిర్మించడం జరిగిందన్నారు. 25 కార్ల వరకు కారు పార్కింగ్లో నిలుపుదల చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఐటిడి ఏ కార్యాలయాన్ని తక్కువ సమయంలో సుందరంగా తీర్చిదిద్దిన గిరిజన సంక్షేమ శాఖ దేముళ్లను పి ఓ అభినందించారు. కార్యాలయపు సిబ్బంది మరుగుదొడ్లను మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, ప్రాజెక్టు ఉద్యాన వన అధికారి ఎన్. అశోక్, ఎ ఎ ఓ శ్రీనివాస్ కుమార్, పద్మాపురం గార్డెన్ ఉద్యాన వన అకారి బొంజుబాబు, ఐటిడి ఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించడం అంత అవసరమా?



### సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను తొలగిస్తే వైసీపీ పార్టీని సాగ నంపుతారు

### అరకు పార్లమెంట్ అధ్యక్షులు,మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్

**పాడేరు,జనవరి 7,మేజర్న్యూస్ :**రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా వారిపై వైసీపీ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం చాలా దారుణమని.. ఇదిఎంత వరకు సమంజసమని,అలాగే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ఉద్యోగులను తొలగించడమేమిటని.. అదే జరిగితే ఉద్యోగులు రాష్ట్రం నుండి వైసీపీ పార్టీని సాగ న%ా%పుతారని అరకు పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం హుకుంపేట మండలంలో పర్యటించిన సందర్భంగావిలేకరుల లతో మాట్లాడుతూ....శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం బెదిరింపులకు గురిచేస్తుందని, సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జగన్ రెడ్డి ఎన్నికలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వారిని తొలగిస్తామని చెప్పడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్మికులు వారి హక్కుల రాక్షణకై ఆందోళన చేయడం వారి ప్రాథమిక హక్కు అన్నారు. దాని హరించే హక్కు ఎవరికి లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన సమస్యలు పరిస్కారం చేయాలనీ, వారి ఆందోళనకుతెలుగు దేశం పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు. వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,గూడ సర్పంచ్ కమిడి జ్ఞాన ప్రకాష్, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శిసికిరి.వెంకటేష్,హుకుంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు పల్టాసింగి.కామేశ్వరరావు,కుమడ మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, అరకు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు ఎల్ బి కళావతి, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ,గూడ వైస్ సర్పంచ్ కోడా రాంబాబు, పాతకోట మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం,గూడ వార్డు మెంబర్ కిల్లో రాంబాబు,అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ రావు,పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ,అరకు వేలి మండల మహిళ అధ్యక్షురాలు వంతల ద్రౌపతి,టీడీపీ సీనియర్ నాయకులు చోంపి అప్పలస్వామి పాంగి త్రినాథ్,కృష్ణ బాలన్న,అశోక్, సుబ్బారావు,శివ,మురళి తదితరులు పాల్గొన్నారు

# ఎస్మా ప్రయోగించి అంగన్వాడి ఉద్యమాన్ని అణచలేరు సిఐటియు



**పాడేరు,జనవరి 7, మేజర్న్యూస్:** అంగన్వాడి కార్యకర్తల ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ఎస్మా జీవో: 2 జారీ చేసి ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తుందని. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శివి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం పాడేరు జిల్లా కేంద్రంలోఅంగన్వాడీ లు 24 గంటలు రిలే నిరాహార దీక్షచేస్తున్న శిబిరం వద్దచేరుకొని జీవో కాపీని అంగన్వాడీలు తో కలిసి దగ్ధం చేశారు. అనంతరం ఆయనవిలేకరులతో మాట్లాడుతూ... అంగన్వాడీలు సమ్మె 27 రోజులు కావస్తున్న న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాల్సిన జగన్ ప్రభుత్వం మహిళలపై ఉక్కు పాదం మోపుతుందని అన్నారు, ఎస్మా చట్టం శిశు సంక్షేమ శాఖ కు వర్తించదని ఇది చట్టవిరుదమని అన్నారు, నీళ్లు, పాలు, మెడికల్ వంటి వాటికి వర్తిస్తుందని తలతక్క ప్రభుత్వం బుర్ర లేని వ్యక్తులు జగన్కు సలహా ఇస్తున్నారని అన్నారు. అంగన్వాడీలు ప్రభుత్వానికి భయపడే రోజులు పోయాయని తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని జగన్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు.తక్షణమే ఎస్మా జీవోని రద్దుచేసి అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లలను తెలంగాణ కంటే అదనంగా జీతం పెంచి గ్రాడ్యుటీ చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే భాగ్యలక్ష్మి, పాడేరు ప్రాజెక్ట్ నాయకులు భాగ్య, హుకుంపేట ప్రాజెక్ట్ నాయకులు కొండమ్మ సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఎస్మా చట్టం కాపీలు టెంట్ కర్రలకు కట్టిన వైనం



**పాడేరు, జనవరి 8, మేజర్న్యూస్ :**అంగన్వాడీ లు గత 28రోజుల నుండి తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.. కాగారాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోగ బెదిరింపుల పోకడాలకు పోయి చివరి హస్త్రంగా ఎస్మా చట్టం తీసుకొని వచ్చి ఈనెల 8 సాయంత్రం 5 గంటలకేల్లా టెంట్లు ఎత్తేసి 9 వ తేది కెల్లా విధుల్లో చేరాలని హుకుం జారీ చేయడంతో పాడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ మరియు సూపర్వైజర్ తో వచ్చి టెంటు వద్ద ఉన్న అంగన్వాడి కార్మికులకు రేపటి లోగా విధుల్లో చేరకపోతే మిమ్మల్ని తొలగిస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అందజేయడనికి ప్రయత్నం చేయ్యగా ఎవ్వరు కూడా తీసుకోవడానికి నిరకరించారు. ఎస్మా ఉత్తర్వులు కాపీలు తీసుకుపోవడంతో చేసేది లేక టెంటు ఆవరణలో ఉన్న కరెంటు స్తంభలపై అంటించి , టెంటు కట్టిన కర్రల పై కట్టి, వెళ్లి వెళ్లిపోయారు. అనంతరం అంగన్వాడీ లు విలేకరుల తో మాట్లాడుతూ..తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని, ఉద్యోగం తీసేస్తామని బెదిరిస్తు ఇచ్చినటువంటి ఎస్మా ఉత్తర్వులను కూడా తాలోగేది లేదని,ఉద్యోగాలు పోయిన పర్వాలేదని అనింటికి సిద్ధపడే సమ్మె చేస్తున్నామని అన్నారు.వెంటనే ఎస్మా ఉపసహరించుకోవాని, ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమనికి అంగన్వాడీల సంఘం కార్యదర్శి భాగ్యలక్ష్మి, సంఘ నాయకురాలు చిన్నారి, దేవి, భాగ్య, జయ, అంబిక,సత్యవతి,వెంకటలక్ష్మి, లక్మి,భారతి,విమల సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# చాపరాయి జలపాతాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**దుంబ్రిగుడ జనవరి 8, మేజర్న్యూస్ :** చాపరాయి జలపాతాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అరుకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ , ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ సంయుక్తంగా సోమవారం ప్రారంభోత్సవం చేశారు.చాపరాయి జలపాతం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రముఖ పర్యాటక కేంద్రం పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేసారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు.చాపరాయి జలపాతం అభివృద్ధికి ప్రత్యేకంగా రూ 60 లక్షల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసామని చెప్పారు. చాపరాయి ముఖద్వారం నుండి జలపాతం వరకు మెట్ల మార్గం నిర్మించామని చెప్పారు. జలపాతం సందర్శించే పర్యాటకులకు భోజనాలు చేయడానికి అనుకూలంగా తాగునీటి సౌకర్యం, వివిద ప్రాంతాల నుండి వచ్చి జలపాతంలో స్నానాలు చేసి మహిళలకు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేకంగా గదులు నిర్మించామని అన్నారు. జలపాతంలో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చిన్నపిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేకంగా ఆట పరికరాలను సమకూర్చామన్నారు. గతంలో చీకటి పడితే అంధకారంగా ఉండేదని ఇప్పుడు చాపరాయి ప్రాంగణంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి వెలుగులు నింపామన్నారు. పర్యాటకులు జలపాతం పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా సహకరించాలని కోరారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ చాపరాయి జలపాతం ఆంధ్ర ఊటీ అరకు లోయకు మణిహారంగా నిలుస్తుందని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రత్యేక దృష్టి పెట్టి జలపాతాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె. వేణుగోపాల్, ఎ ఈ ఈ అభిషేక్, పద్మాపురం గార్డెన్ ఉద్యాన వన అధికారి బొంజుబాబు, మ్యూజియం క్యూరేటర్ మురళి , ఎంపీపీ ఈశ్వరి,చెట్టి వినయ్, జడ్పిటిసి జానకమ్మ, మాజీ ఎంపీపీ దనేరావు , ఎంపీడీవో ఉషారాణి,చెట్టి గోపాల్ , వర్తక సంఘం సుమన్, తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు

## మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ



పాయకరావుపేట జనవరి 8 మేజర్ న్యూస్.శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులు కృష్ణంరాజు మాస్టర్ ఆధ్వర్యంలో పెంటకోట జడ్పీహెచ్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న 44 మంది విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షులు చిక్కాల రామారావు విచ్చేశారు.ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు అందించిన శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, ఉప సర్పంచ్ చిక్కాల సూర్యనారాయణ, జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ గేదెల చిన్న అప్పలరాజు,ప్రధానోపాధ్యాయులుసూర్య నారాయణ,ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మలసాల భరత్ కుమార్ విస్తృత పర్యటన



**అనకాపల్లి రూరల్, జనవరి 8, మేజర్వనేస్:** గ్రామాలపై పట్టు సాధించేందుకు అనకాపల్లి నియోజకవర్గ నూతన సమన్వయకర్త మలసాల భరత్కుమార్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు మండలంలోని మార్టూరు, చింత నిప్పుల అగ్రహారం, రేబాక, శంకరం తదితర గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు, నాయకులను సర్పంచులు, ఎంపీటీసీలను, వైసీపీ కుటుంబసభ్యులను కలుస్తూ పరిచయం చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో దేవాలయాలు దర్శనం, ప్రజల సమస్యలపై పట్టు సాధించేందుకు వివరాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లోని వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో అందరినీ పరిచయం చేసుకుంటూ, రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ, రెవిన్యూనాయుడు, కొల్లిమెల గోవింద, మంత్రి సత్యనారాయణ, కోరుకొండ అర్జునరావు, గ్రామ సచివాలయం కన్వినర్లు ఇంటి లక్ష్మణరావు, గంద్రెడ్డి రమణబాబు, గ్రామ పార్టీ నాయకులు బొద్దపు కోటేశ్వరరావు, బంటు ఏడుకొండలు, భీముని రమణ, కరణం సన్యాసిరావు, కుమార్, కోట సత్తిబాబు, మంత్రి విశ్వేశ్వర రావు, కోసిరెడ్డి మహేష్, బుజ్జి, గణేష్, నూకప్పారావు, బాలాజీ, సింహాచలం, బోదు అప్పలనాయుడు, మమ్మన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 57 ఫిర్యాదులు

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.




**అనకాపల్లి రూరల్, జనవరి 8, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. "స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు స్పందన కార్యక్రమానికి 57 ఫిర్యాదు లలో అందాయని వాటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ఫిర్యాదు దారులుసమస్యలను జిల్లా ఎస్పీ ముందు స్వేచ్చగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్సై కె.సావిత్రి పాల్గొన్నారు

## వైసీపీలోకి రేబాక మాజీ వైస్ సర్పంచ్ కండిపల్లి అప్పారావు.



**అనకాపల్లి రూరల్, జనవరి 8, మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ సూచనల మేరకు అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, మండల నాయకులు మంత్రి సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ బంటు ఏడుకొండల సమక్షంలో రేబాక మాజీ వైస్ సర్పంచ్ కండిపల్లి అప్పారావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సోమవారం జాయిన్ అయ్యారు. మండలంలోని రేబాక గ్రామంలో వైసీపీ నాయకుల పరిచయ కార్యక్రమానికి విచ్చేసిన అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మాజీ సర్పంచ్ కండిపల్లి అప్పారావును సాదరంగా పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలోని పోలిపల్లి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, ఇంటి లక్ష్మణరావు, గ్రామ పార్టీ నాయకులు బొద్దపు కోటేశ్వరరావు, భీముని రమణ, కరణం సన్యాసిరావు, కుమార్, గంద్రెడ్డి రమణ, కోట సత్తిబాబు, మంత్రి విశ్వేశ్వర రావు , కోసిరెడ్డి మహేష్, బుజ్జి, గణేష్, నూకప్పారావు, బాలాజీ, సింహాచలం, బోదు అప్పలనాయుడు, మమ్మన సత్తిబాబు, గ్రామ వాలంటీర్లు, గృహసారదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

